# నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# నల్లగొండ

ఆదివారం 17 డిసెంబర్ 2023
SUNDAY, DECEMBER 17, 2023 | NALGONDA | పేజీలు : 8 PAGES


# సన్న బియ్యానికి రెక్కలు



**క్వింటా కొత్త బియ్యం రూ.5వేలు.. పాత బియ్యం రూ.5,500**

- చిట్టిపొట్టి, చింట్లు రకాలు రూ.6,300 వరకు అమ్మకం
- క్వింటాకు అదనంగా వెయ్యి రూపాయలకుపైగా పెరిగిన ధరలు
- ప్రస్తుతం ధాన్యం ధర సైతం రూ.3 వేల నుంచి రూ.3,400
- వర్షాభావం, నీటి వనరులు తగ్గడమే కారణం
- వానకాలం సీజన్‌లో గతేడాది కంటే 30 శాతం తగ్గిన సన్నాల సాగు
- మరో ఏడాది వరకు ఇదే పరిస్థితి

మధ్య పేజీల్లో..



**ఈ ఏడాది సన్నబియ్యం ధరలు అంచనాకు మించి పెరిగాయి.** నాలుగేండ్లలో లేని విధంగా పైపైకి ఎగబాకుతున్నాయి. ప్రస్తుతం బీపీటీ బియ్యం క్వింటా ధర కొత్తవి రూ.5 వేలు, పాతవి రూ.5,500 పలుకుతున్నాయి. చిట్టిపొట్టి, చింట్లు రకాలైతే రూ.6,300 పైనే ఉన్నాయి. గతేడాది ఇదే సమయంలో బీపీటీ బియ్యం కొత్తవి క్వింటా రూ.3,300 నుంచి రూ.3,700 వరకు, పాతవి రూ.4వేల నుంచి రూ.4,500 ఉన్నాయి. ధరలు ఒకేసారి రూ.వెయ్యికిపైనే అదనంగా పెరిగాయి. ఈ సంవత్సరం వర్షాభావ పరిస్థితుల కారణంగా సాగర్ ప్రాజెక్టు నుంచి నీటి విడుదల లేకపోవడం, నీటి వనరులు సరిపడా లేకపోవడంతో సన్నాల సాగు తగ్గింది. నల్లగొండ జిల్లాలో 3.20 లక్షల ఎకరాల నుంచి 1.73 లక్షల ఎకరాలకు పడిపోయింది. ఇక యాసంగిలోనూ సన్నాల సాగు అంతగా ఉండదు. మళ్లీ వానకాలం వరకు గడ్డు పరిస్థితులు ఎదుర్కోక తప్పదు. ఈ నేపథ్యంలో కొంత మంది ముందస్తుగా బియ్యం కొని పెట్టుకున్నట్లు తెలుస్తున్నది.

– నల్లగొండ, డిసెంబర్ 16

## ప్యానల్ స్పీకర్‌గా బాలూనాయక్



ప్యానల్ స్పీకర్‌గా దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలూనాయక్ మొదటి రోజు వ్యవహరించారు. అసెంబ్లీ సమావేశాల్లో శనివారం గవర్నర్ ఎంజెడాను చదివి వినిపించిన అనంతరం పలువురు ఎమ్మెల్యేలతో మాట్లాడించారు. ప్యానల్ స్పీకర్‌గా బాలూనాయక్ ఎమ్మెల్యేలకు సమాధానం అందించారు.

– దేవరకొండ, డిసెంబర్ 16

## ప్రజా తీర్పును గౌరవిద్దాం.. లోపాలను సరి చేసుకుందాం

- బీఆర్ఎస్ శ్రేణులు మనోధైర్యం కోల్పోవద్దు
- ఎప్పటిలాగే ప్రజలకు అందుబాటులో ఉంటా
- కొత్త కమిటీలు ఏర్పాటు చేసుకొని పార్టీని బలోపేతం చేసుకుందాం
- ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య
- పాల్గొన్న జడ్పీ చైర్మన్ బండ నరేందర్‌రెడ్డి

8లో..



నకిరేకల్ : బీఆర్ఎస్ ముఖ్యకార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, పక్కన జడ్పీ చైర్మన్ బండ నరేందర్‌రెడ్డి

## మల్టీ సర్వీసింగ్ కేంద్రాలుగా పీఏసీఎస్‌లు

- మరో మూడేండ్లు అవకాశం ఇచ్చిన నాబార్డ్
- ఇప్పటి వరకు ఈ స్కీమ్ పరిధిలో 50 పీఏసీఎస్‌లు
- త్వరలో మరిన్ని ప్రాథమిక సహకార సంఘాలు
- డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి
- నల్లగొండలో సహకార బ్యాంకుల మేనేజర్లు, పీఏసీఎస్ సీఈఓల సమావేశం

8లో..



సమావేశంలో మాట్లాడుతున్న డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి

## మరో 24 కొత్త పంచాయతీలు

- నల్లగొండ జిల్లాలో ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్
- వచ్చే పంచాయతీ ఎన్నికలకు సన్నద్ధం
- ఎన్నికల సంఘానికి వివరాలు అందజేత



చందంపేట మండలం నల్లచెలమొల్ల గ్రామం

నల్లగొండ ప్రతినిధి, డిసెంబర్16 (నమస్తే తెలంగాణ) : నల్లగొండ జిల్లాలో నూతనంగా మరో 24 గ్రామ పంచాయతీల ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ వచ్చింది. పలు మండలాల్లోని స్థానికుల డిమాండ్ మేరకు అప్పట్లోనే కేసీఆర్ సర్కార్ నూతన పంచాయతీల ఏర్పాటు కోసం ప్రతిపాదనలను స్వీకరించింది. ఈ మేరకు గత ఆగస్టులో దాదాపు నూతన గ్రామ పంచాయతీల ఏర్పాటుపై కసరత్తు పూర్తి చేశారు. ఈ మేరకు రానున్న ఎన్నికల్లో నూతనంగా ఏర్పాటవుతున్న

మిగతా 2లో...